S.C.I.M. GOVT. COLLEGE
AUTONOMOUS
Accredited by NAAC 'A' Grade with CGPA 3.18
Tanuku, West Godavari, Andhra Pradesh, AISHE CODE-C-24205
(Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram, A.P.)

# సాహిత్య తరంగిణి

ISSN: 3048-5908 | సంపుటం-2 | ప్రత్యేక సంచిక-1 | 2025 | Impact Factor: 5.379(SJIF)

# ఆధునిక కవిత్వ వికాసం

## అంతర్జాతీయ సదస్సు








ప్రధాన సంపాదకులు :
**శ్రీమతి డి. కనకమహాలక్ష్మి**
తెలుగు శాఖ, శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల (స్వ.ప్ర.)
తణుకు, తెలుగు శాఖ

## విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 27 | కుందుర్తి వచన కవితా తత్వం | డా.నల్లపనేని విజయలక్ష్మి | 125-129 |
| 28 | సంప్రదాయ ప్రతిబింబం సినారే సాహిత్యం | డా. వాసిరెడ్డి భవాని | 130-134 |
| 29 | భగవంతునికి బహిరంగ లేఖ దీర్ఘ కవిత నిర్వహణ | డా. యస్.దివిజాదేవి | 135-141 |
| 30 | గంటేడ గౌరునాయుడు - రైతు సంఘీభావ కవిత్వం | శ్రీమతి.యం.రమా గిరాదేవి | 142-145 |
| 31 | ఆధునిక కవిత్వ వికాసం – స్త్రీ - దళితవాద కవిత్వం | డా.ఆర్.యస్. రవికుమార్ | 146-151 |
| 32 | వచన కవిత్వం – ఒక పరిశీలన | కే. అరుణ | 152-156 |
| 33 | పరదాలో ముస్లిం స్త్రీ జీవన ఘోష | అరిగెల శ్రీకాంత్ | 157-159 |
| 34 | అభ్యుదయ కవి - ఆరుద్ర | ఎస్. రజిత | 160-162 |
| 35 | కర్పూర పరిమళాలు వెదజల్లే కర్పూర వసంత రాయలు | డా. యన్ విజయలక్ష్మి | 163-168 |
| 36 | మన్యంలో కథ కావ్య జంజానీల వేదిక | డా.డి. ధాత్రి కుమారి | 169-174 |
| 37 | షాజహానా కథలలో సామాజిక జీవన చిత్రణ | షేక్ జరీన బేగం<br>డా ॥ ఇరపని మాధవి | 175-179 |
| 38 | శిఖామణి మువ్వల చేతి కర్ర -కవితా శిల్పం | డాక్టర్ బి .సుబ్బలక్ష్మి | 180-183 |
| 39 | బసవరాజు అప్పారావు గారి గేయాల్లో ఆత్మ సమర్పణ బావం | మోగంటి సుదామయి | 184-189 |
| 40 | "జాషువా కవిత్వం + మానవత్వం " | కె. సురేష్ బాబు | 190-195 |
| 41 | "గోసంగి దళిత దీర్ఘ కావ్యం – ఒక పరిశీలన"- | డాకే.ఈశ్వరమ్మ | 196-201 |
| 42 | రాయలసీమ అస్తిత్వ దీపం పెన్నేటి పాట | వంకం బాస్కర్ | 202-207 |
| 43 | మానవ జీవన వేదం 'నాగలి కూడా ఆయుధమే' – కొమ్మవరపు విల్సన్ రావు | డా. శ్రీలక్ష్మి | 208-214 |
| 44 | ఉత్తరాంధ్ర వలస కవిత్వ వెతలు | ఉషారాణి పిల్లి | 215-218 |
| 45 | బావ కవిత్వం - వస్తు నవ్యత | డా. జి. వెంకట లాల్ | 219-224 |

ISSN: 3048-5908 ;Impact Factor: 5.379(SJIF)

# వచన కవిత్వం - ఒక పరిశీలన

కె. అరుణ
తెలుగు అధ్యాపకురాలు
పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.
చరవాణి: 94902 95553

**స్థూల పరిచయం:** "Free Verse" అనే ఆంగ్లపదానికి సమానార్థకంగా తెలుగులో "వచన కవిత" అని పిలుస్తున్నాం. 1930ల తరువాత తెలుగు కవిత్వ బహిరాకృతిలో వచ్చిన మార్పు వచనకవిత్వం అని డా॥ కడియాల రామమోహనరాయ్ పేర్కొన్నాడు. "వచన కవిత"అనేక పేర్లతో వ్యవహరించబడుతూ వచ్చింది. "వచన పద్యం', "వచన గేయం", "వచన గీతం", "వచన గీతిక", "ముక్తచ్ఛందం", "స్వచ్ఛంద కవిత", "స్వచ్ఛాకవిత", ఇట్లా ఎన్నో పేర్లు ఉన్నప్పటికీ "వచన కవిత" అనే సరళమైన మాట స్థిరపడింది. అధికంగా ప్రాచుర్యంలోనికి వచ్చింది. దీనిని ఒక ఉద్యమంగా నడిపింది కుందుర్తి ఆంజనేయులు. ఈ కారణముగా ఆయనను "వచనకవితా పితామహుడు" అని గౌరవిస్తాం.

"ఛందో రహితమైన కేవలం వచనంలో భావలయ ప్రధానంగా పలికే కవిత్వానికి వచన కవిత్వమని స్థూలంగా నిర్వచనం చెప్పవచ్చు". అని అరిపిరాల విశ్వం భావిందాడు."ఏ నియమమూ లేకుండా శుద్ధ వచనమును లయాత్మనంగా మార్చినచో అది వచన గేయమగును' అన్నాడు సి. నారాయణరెడ్డి. "వచనం కవితామయంగా వుంటే, ఆ వచన కవిత్వం" అంటారు సర్దేశాయి తిరుమలరావు. "చురుకైన ఆవేశాన్నీ, సాంద్రతరమైన అనుభూతుల ఒత్తిడినీ, సూక్ష్మమైన బావననీ అనువదించడానికి కవిత (వచన కవిత) తన స్థానాన్ని ప్రత్యేకించుకొంది" అన్నాడు దేవరకొండ బాలగంగాధర తిలక్. ఈ నిర్వచనాలు ఛందస్సు లేకపోవడం, నియమం లేకపోవడం అనే వాటితో పాటుగా లయాత్మకంగా వుండడం, కవితామయంగా ఉండడం గురించి ప్రస్తావిస్తున్నాయి. అలాగే ఆవేశం, అనుభూతుల ఒత్తిడి, సూక్ష్మభావ ప్రకటన, సాంద్రత, గాఢతల గురించి కూడా చెబుతున్నాయి. మనం ఎన్ని నిర్వచనాలు చూసినా నిర్వచన పరిధికి లోబడకుండా మిగిలిపోయే అంశాలు ఎన్నో ఉంటాయి. వచన కవిత విషయంలో ఇది మరీ ఎక్కువగా ఉంటుంది. వచన కవిత అనిబద్ధంగా ఉంటుంది. ఏ నిబంధనలూ లేనది వచన కవిత.

వచన కవితకు ఆద్యుడిగా శిష్లా ఉమామహేశ్వరరావును చెపుతారు. 1930ల నుండి ఆయన రాసిన కవిత్వం 1938లో "విష్ణుధనువు" "నవమి చిలుక'గా వెలువడ్డాయి. తన కవిత్వాన్ని ప్రహ్లాద కవిత్వమని పేర్కొన్నాడు. 1939లో పరాభి ఫిడేలు రాగాల డజన్" అను ఆరుద్ర మొదట వచన కవితా గ్రంథంగా గుర్తిందాడు. "నా వచన పద్యాలనే దుడ్డుకర్రల్తో పద్యాల నడుముల్ విరగదంతాను" అని సంచలనం సృష్టిందాడు. 1944లో బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురు మూడేసి కవితల చొప్పున "నయాగరా" అనే వచన కవితా సంకలనాన్ని ప్రచురించారు. 1949లో ఆరుద్ర రచించిన "త్వమేవాహమ్" వెలువడింది. వచన కవితకు శ్రీ శ్రీ అభ్యుదయ దృక్పథాన్ని జోడించాడు. శిష్లా, పఠాభి, శ్రీరంగం నారాయణబాబు, ముద్దు కృష్ణ, శ్రీ శ్రీ వచన కవితకు పునాదులు వేశారు. ఆరుద్ర, తిలక్, కుందుర్తి,

ISSN: 3048-5908 ;Impact Factor: 5.379(SJIF)

దాశరధి, నారాయణరెడ్డి తదితరులు వచన కవిత్వ అభివృద్ధికి, విస్తరణకు దోహదం చేశారు. వర్తమానంలో ఎందరో యువకవులు వచన కవితా వైవిధ్యానికి కొత్తదారులను వేశారు.

వచన కవితకు నియమ నిబంధనలు ఏమీ లేవు. కవి తాను తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని నిత్య పరిశీలన చేస్తుంటాడు. ప్రతిస్పందిస్తూ వుంటారు. తాను చూసే ప్రపంచంలో అన్యాయం, అణచివేత పీడన, దోపిడీ, హింస, క్రూరత్వం, ఆకలి, నిరుద్యోగం లాంటివి ఉండవచ్చు. కవికి సంవేదన ఉంటుంది. ఉద్వేగం ఉంటుంది. అనుభూతి ఉంటుంది. ప్రశ్నించే తత్వం ఉంటుంది. ప్రతిఘటించే స్వభావం ఉంటుంది. వీటి కారణం తాను అందరిలాగ చూస్తూ ఊరుకోడు. అతను సమాజంలో జరిగేవాటిని గురించి కలత చెందుతాడు. బాధపడతాడు. సమాజం ఉన్నతంగా, మనుషులు ఉత్తమంగా ఉండాలని ఆకాంక్షిస్తాడు. ఆ ఆకాంక్షనే తన స్పందనగా తనకు తెలిసిన బాషలో ఉద్వేగ ప్రధానంగా వెల్లడిస్తాడు. అట్లా వెల్లడించడానికి ప్రతి కవికీ తనదే అయిన పద్ధతి వుంటుంది. కవి తన బావోద్వేగాలను తెలిపే లేదా ప్రకటించే విధానాన్ని అభివ్యక్తి అని అంటాం. ఇప్పుడొక కవితను పరిశీలిద్దాం.

ఒకచోట హింస చెలరేగింది. అది అన్ని చోట్లకూ పాకింది. హింసకు కారణం కుల వివక్ష కావచ్చు. మత వివక్ష కావచ్చు. అహింస సామాజిక సామరస్యాన్ని భంగపరచింది. మనుషుల మధ్య వైషమ్యాలను పెంచింది. మనుషులలో మానుషత్వాన్ని రూపు మాపింది. ఈ హింసకు లోనైన వారి గురించి కవి ఆవేదన చెందుతున్నాడు. కవి పేరు రమాకాంత్రథ్, ప్రముఖ ఒరియా కవి.

ఇక్కడ కాలిన కమిరిన స్త్రీ, పురుషుల పిల్లల దేహాలు / రైలు బోగీలలో చూడు చూడు ఎక్కడ బ్రతుకున్న వాడెవడూ లేడు ప్రతి వీధికి రెండు వైపులా కూలలేడు ప్రతివీధికి రెండు వైపులా కూలగొట్టిన ఇళ్ళు ముందుకు కదులు... ఎక్కడికి నడక ? మరో ఊరికా ? ఇంకో నగరానికా ॥ ఎక్కడైనా ఇంతే కాలిన మృతదేహాలు తెగిన గొంతులు పగిలిన పొట్టలు ఎక్కడైనా ఇవే కనిపిస్తాయి నీకు. ఇది పూర్తి కవిత కాదు. కవితలోనరి ఒక బాగం మాత్రమే.

ఇదోక దాడిని సూచిస్తుంది. రైలు బోగి అని చెప్పడం ద్వారా ఆ సంఘటన ఎక్కడ జరిగిందో సూచించాడు. ఎక్కడికి నడక అనే ఒక ప్రశ్న. అసలు మనుషులంతా ఎటు నడుస్తున్నారు అనే కవి ఆవేదనను తెలుపుతుంది. విధ్వంసం అంతటా ఉందని అంటాడు.

ఒక కవి ఏమంటాడంటే కవిత్వమంటే భాషా సామర్థ్యాన్ని తూకం వేసే సున్నితపు త్రాసు. కవిత్వం దుంగల వరసలో గంధపు చెక్క, కవిత్వం కొత్తదీ కాదు, పాతదీ కాదు. కవిత్వం మొత్తం సత్యం అని, "కవిత్వం" గురించి వరవరరావు స్పందన చూద్దాం

కవిత్వం దాచనక్కర్లేని నిజం
ప్రభుత్వం అక్కర్లేని ప్రజ
అమృతం అక్కర్లేని జీవితం
జేబులు వెతికినా / టేబిల్ మీద పుస్తకాలు కాగితాలు పొర్లించి తెర్లు చేసినా
బీరువా సొరుగులు / బీర పువ్వులాంటి హృదయ కుహరం తెరచిచూసినా పరచి చూసినా
కవిత్వం తప్ప రహస్యం లేదు
నీ కర్థంకానివా ప్రమాదకర వ్యక్తిత్వం ప్రభావమంతా కవిత్వ రహస్యమే.

దృక్పథ బలంగల కవి కవిత్వం ఎంత శక్తిమంతంగా ఉంటుందో తెలియజేస్తాడు. ఉద్యమ కవిత్వానికి గల ప్రయోజనం ఈ కవిత తెలుపుతుంది. కవిత్వం రాజ్యాన్ని రద్దుచేసి బహిరంగ రహస్యం అంటాడు కవి. కవిత్వం రాయడం గురించి కె. శివారెడ్డి రాసిన కవిత పేరు "పద్యం రాయడానికి", కవిత్వం రాయడానికి ఏవేవో కావాలని బావిస్తారు చాలా మంది. ఈ కవిత మరోకోణంలో అసలు విషయం చెబుతుంది.

పద్యం రాయడానికి ఏవీ అక్కరలేదు మహత్తర మహోన్నత సాధన సామాగ్రి అక్కరలేదు. ఒక శబ్దం చాలు, ఒక చూపు చాలు ఒక పదం చాలు, ఒకపాదం చాలు రాలుతున్న ఆకుచాలు, ఎగురుతున్న గడ్డిపోచ చాలు, ఒక కదలిక చాలు, ఒక విరుపు చాలు నుదుటి మీద పెళ్ళున విరిగిన కొమ్మచాలు నీ చిటికెన వేలు పట్టుకు నడుస్తున్న చిన్న పిల్లచాలు పిల్ల ముఖంకేసి చూడు, కళ్ళకేసి చూడు తడబడుతున్న కాళ్ళకేసి చూడు పద్యం రాయడానికేమీ అక్కర లేదు నువ్వు చాలు నువ్వు బతికుంటే చాలు.

ఈ కవితలో కవి పద్యం రాయడానికి మనిషిగా స్పందించే గుణం ఉంటే చాలునని చెబుతున్నారు. స్పందన ఉన్న ప్రతి మనిషి రాయగలడని చెబుతోంది కవిత. మనుషులలో మానవీయ స్పందనలు తగ్గిపోయాయి. కాబట్టి ఎవరూ తమ తోటి, సాటి మనుషులు పడే బాధలను, కష్టాలను, సహానుభూతితో అర్థం చేసుకోవడం లేదని అట్లా అర్థం చేసుకున్నప్పుడు రాయగలుగుతారు అని చెప్పవచ్చు.

అందరికీ కవిత్వం రాయాలని ఉంటుంది. కొందరు రాయాలంటే ముందుగా కవిత్వం బాగా చదవాలి, అందరిలోనూ బావాలుంటాయి. అందరికీ ఆలోచనలు వస్తుంటాయి. అందరూ ఉద్వేగం కలిగి వుంటారు. మనలో కలిగే బావాలకు తగిన బాషారూపం ఇవ్వడమే కవిత్వం రాయడం, ఎటువంటి ఉద్వేగం లేకుండా రాస్తే అది వ్యాసం అవుతుంది. ఉద్వేగంతో రాస్తే కవిత్వం అవుతుంది. కమీషనర్ కళాశాల విద్యవారు "యువతరంగం" పేరిట ప్రతి ఏటా వివిధ పోటీలు విద్యార్థులకు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే కదా ! యువతరంగంలో కవిత్వ, కధారచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 2017లో డిగ్రీ కళాశాల విద్యార్థులకు రచన ఎట్లా చేయాలనే విషయమై ఒక శిక్షణా శిబిరం కూడా నిర్వహించారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సౌజన్యంతో జరిగింది. ఆ సందర్భముగా "తొలి అడుగులు" పేరుతో విద్యార్థులు రాసినరచనలను ప్రచురించారు అందులో ఒక విద్యార్థి కవిత్వం రాసే పద్ధతి గురించి చెప్పాడు. అక్షరాల్ని కూర్చి కవిత్వం రావాలి. భావాల్ని.. బాధల్ని / ఆలోచనల్ని.. అనంతమైన / అక్షర రూపంలో ఆవిష్కరించేది / కవిత్వం / కవిత్వమంటే... మనిషి అంతరంగాన్ని/ప్రకటించేది... ప్రభావితం చేసేది / అన్నాడు మరొక విద్యార్థి తన భావాలను ఇలా చెప్పాడు. నాలో ఏముందని అడగకు / నీ శక్తిని గుర్తించి నువు ముందుకు సాగు ఆకుపచ్చరంగు చూడు / హరిత విప్లవం ఎరుపు రంగుచూడు / సైనికుడిగా మారు తెలుగు రంగు చూడు / శాంతికై పోరాడు, నీలి రంగుచూడు /కవిగా కవితలుపాడు అని సందేశమిచ్చాడు. ఊహాలోకపు ఉద్వేగ భావం కవిత్వం హావభావాలకు అచ్చురూపం కవిత్వం అనేకాలోచనల మమేకమే కవిత్వం ఆత్మల్లో మెదిలే సృజనాత్మకత కవిత్వం అనుభవాలను కనుల ముందుంచేలా కవిత్వంగా నిర్వచనం చెప్పారు విద్యార్థులు.

ఎలాంటి బాధనైనా తన భావనగా తెలిపేది కవిత్వం అని చెప్పి సమాజాన్ని మేల్కొల్పేది కవి నీతిని.. న్యాయాన్ని.. మానవీయమైత్రిని కలిగింపజేసేది కవిత్వం ఇటువంటి ఉదాహరణలు తెలిపే అంశం ఏమంటే విద్యార్థులు కవిత్వం రాయగలుగుతారని వారికి సృజన్మాతక శక్తి సామర్థ్యాలున్నాయని వాటిని వెలికి తీసే పనికి

ISSN: 3048-5908 ;Impact Factor: 5.379(SJIF)

పొందుకోవాలి. మెరుగుపెట్టుకొని పనిలో పడాలి. భాషతో ఎల్లలులేని ప్రపంచాన్ని నిర్మించవచ్చు. భావంతో సమస్త మానవాళిని ఒకటి చేయొచ్చు అంటాడొక విద్యార్థి. వీటిని పరిశీలించినప్పుడు విద్యార్థులలో ఆలోచనాశక్తి ఉందని, ఉద్వేగాలున్నాయని సరైన దిశానిర్దేశం చేసేవారు లేక రాయడంలో ముందడుగు పడడం లేదని అర్థమవుతుంది.

సరళంగా ఒక భావం చెప్పాలంటే ఏం చేయాలి? ఉదాహరణకు నీరు మనుషులకు ఎంతో అవసరం. జల వనరును మనుషులు పొదుపుగా వాడుకోవాలి. సూటిగా చెబితే "నీటిని వృథా చేయరాదు అని చెప్పాలి. అనేక చోట్ల ఈ వాక్యం అందరం చూసే వుంటాం. నీళ్ళు పుష్కలంగా దొరికేచోట ఈ వాక్యం పెద్దగా కదిలించదు. కానీ, ఎంతో ముందుచూపు, దూరదృష్టి, ప్రకృతి వనరులపట్ల బాధ్యత, వినియోగంలో జాగ్రత్త మొదలైనవి దీనిలో కనిపిస్తాయి. త్రాగునీటికి, సాగునీటికి తీవ్రమైన ఎద్దడి ఉన్న ప్రాంతంలో ఈ వాక్యం ఎంతో ప్రాధాన్యం పొందుతుంది. నీరు దొరకకపోవడం వల్ల పడిన బాధలు వారికి తెలుసు కాబట్టి దీనికొక చక్కటి అర్థాన్ని కల్పించుకున్నారు. దానిని సందేశంగా స్వీకరించారు. కవిత్వం ద్వారా మనం చేయాల్సింది అర్థకల్పన, భావ కల్పన. అట్లాగే చీటికి మాటికి ఏడ్చేవాళ్ళున్నచోట ఒక వ్యక్తి "కన్నీళ్ళను వృథా చేయకూడదు|| అని రాశారనుకోండి. ఆయా వ్యక్తుల అనుభవ ఆవరణాన్ని బట్టి వాక్యం అర్థవంతమవుతుంది. మరొక వ్యక్తి మరింత గాఢంగా చెబుదామనే దృష్టిలో "నెత్తుటి కన్నీళ్ళను వృథా చేయరాదు" అని రాశాడు. ఈ మూడు రకాల వ్యక్తీకరణలు ఒకే చోట చేర్చి చదివినప్పుడు ఈ మూడవ వాక్యం త్వరగా ఆకర్షిస్తుంది. ఎందుకంటే దీనిలో గాఢత ఎక్కువగా ఉంది. మూడు వాక్యాలు వృథా చేయవద్దు అని ఒకే భావాన్ని వ్యక్తం చేస్తున్నప్పటికీ, మూడవ వాక్యం పట్ల దృష్టి ఎక్కువ పెడతాం. దాని నుండి అధిక భావార్థాలను ఎప్పుడూ పొందుతూ ఉంటాం. ఒక రకమైన ఉద్వేగంతో నీరు, కన్నీరు, నెత్తుటి కన్నీరు అనే మాటల్లో విశేషంగా ఉన్నది. ఈ నెత్తుటి కన్నీరు అనేది కవిత్వం రాయటమనేది మామూలు మాటలలోనే మనం విశేష అర్థాన్ని రాబట్టే పని అని అర్థం చేసుకోవాలి. ఇలా విశేషార్థం సాధిస్తూ మనం కూర్చే వాక్య సముదాయమే కవిత్వమవుతుంది.

ఒక స్త్రీ తాను గృహిణిగా ఎదుర్కొన్న అనుభవాలను పైకి సరళంగా అనిపిస్తూనే ఎంతో వేదనను ఒక కవితలో చెప్పేందుకు ప్రయత్నించింది. ఈ కవితలో విశేషం ఏమిటంటే వ్యాపార ప్రకటనల్లో తరచూ కనబడే స్త్రీని గురించి చెపుతూ తన గురించి కూడా ఇందులో చెబుతుంది. ఈ కవితలో వాస్తవిక గృహిణి, ప్రకటనల్లో కనిపించే గృహిణి పాత్ర ఈ రెండింటి మధ్య తారతమ్యాన్ని చెప్పకనే చెబుతుంది. గృహిణీ ఏమే, నిన్న ఎల్లప్పుడూ కుటుంబం మొత్తానికి మంచి టూత్పేస్ట్ కొంటూ ఉంటావే మీ ఆయన నిన్ను బాగా ప్రేమించడానికి ఖరీదైన సబ్బు వాడుతూ ఉంటావే నలభైశాతం డిస్కౌంట్లో కొనుక్కొచ్చిన చీరనే కడుతూ వుంటావు. రెండు నిమిషాల్లోనే వంట ఎలా చేస్తావే దేవతలాగ కనిపిస్తూ కూడా బట్టలెలా ఉతుకుతావే నువ్వింత తాజాగా ఉండడంలో రహస్యమేమిటి. కొత్త అరెంజ్ ఫేస మినిట్స్ ఫీల్ ఆల్ ఫేస మాస్క్ వాడటమేనా ? చెప్పు నాకు.. నువ్వలా నవ్వడానికి వాళ్ళు నీకెంత చెల్లిస్తుంటారో చెప్పు అర్ధరాత్రి బిడ్డ నిద్రలేస్తుంది కవిత్వం రాసే చేతిని వెతుక్కుంటుంది. బిడ్డనెత్తుకొని జోకొట్టి నిద్రబుచ్చుతుండా చేయి నేను రాతబల్ల దగ్గరకు తిరిగొచ్చే సరికి రాయాల్సిన కవిత కాస్తా నిద్రలోకి జారుకుంటుంది.

ISSN: 3048-5908 ;Impact Factor: 5.379(SJIF)

కవిత్వం రాసే శక్తిగల గృహిణి తన సృజనాత్మక ప్రతిభను చూపడానికి గల ఆటంకాలను చెబుతుంది. తాను కవిత్వం రాయలేకపోతున్నది. ఇంటి పనులు, పిల్ల ఆలనాపాలనా చూసుకోవడం వల్ల, ఇక రెండవది ఎంతకీ తెమలని పనులను ప్రకటనలో స్త్రీ అలవోకగా చేయగలగడం గురించి తెలుపుతుంది. పైగా ఆ పనులన్నీ చెయ్యడానికి ఆ స్త్రీకి ఎంతో కొంత సంపాదన వస్తున్నది. ఈ గృహిణి ఇంటి చాకిరి ఎంత చేసినా కూడా జీతం లేదు. శ్రమ పడుతుంది. గాని సంపాదన లేదు. తాను పడే శ్రమకు గుర్తింపు, గౌరవం లేదు, సృజనాత్మకంగా ప్రతిభ ఉన్నా దానిని ప్రదర్శించలేకపోతున్నది. ఈ ఆవేదన అంతా కొద్ది పంక్తుల్లోనే వ్యక్తపరచగలిగింది. వ్యక్తుల అనుభవాలు, సామాజిక అనుభవాలు ప్రపంచ పరిణామాలు,. ఎన్నో అంశాలను గురించి మనకు కలిగిన భావాలను రాయవచ్చు.

ముగింపు: కవి తాను రాసేందుకు స్వీకరించిన అంశాన్ని వస్తువు అంటారు. గృహిణి కవితలో వస్తువు ఏమిటి? గృహశ్రమకు తగ్గ వేతనం లేకపోవడం తనకున్న రాసే శక్తిని ప్రదర్శించలేకపోవడం, అందువలన కలిగిన అనుభవ వేదన. ఇది కవితలో తాను వాడిన పదాలు చెప్పిన భావం ద్వారా మనకు అర్థమవుతుంది. ఇక చెప్పిన పద్ధతిని చూస్తే కొద్దిపాటి ఆక్షేపణ కనిపిస్తుంది. ప్రకటనలో కనిపించే స్త్రీ ఎట్లా ఆ పనులు చేయగలుగుతున్నదని ప్రశ్నిస్తుంది. కొద్దిమంది కవులు పోలికలద్వారా రూపకాలద్వారా, పదచిత్రం, భావ చిత్రాల ద్వారా చూపుతారు. కవి రాసిన విధానాన్ని స్థూలంగా శిల్పం అనవచ్చు లేదా రూపం అనాలి. "కవులు చేసిన బలమైన ఊహలే కవి సమయాలు" అని నిర్వచించాడు కుందుర్తి. కవిత్వం "జీవిత సంఘర్షణలో ఉంది. అలంకారాలలో కాదు". అని తేల్చిచెప్పినది కూడా కుందుర్తియే. 'కవిత్వం రాయడమంటే నిత్య జీవితంలోని సంఘర్షణను రాయడం అని గ్రహించి చక్కని కవిత్వం రాసే కవితా ప్రపంచంలో ధ్రువతారలుగా ప్రకాశించాలి.

ఆధార గ్రంథాలు:

1) తెలుగు సాహిత్య చరిత్ర - డాక్టర్ ద్వా.నా. శాస్త్రి
2) వచన కవిత - ఒక ఆలోచన - కర్లపాలెం హనుమంతరావు